హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఆట ప్రతినిధి: సికింద్రాబాద్ ఆర్ఆర్‌సీ ఇండోర్ స్టేడియంలో తొమ్మిదవ ఆల్ ఇండియా డిఫెన్స్ అకౌంట్స్ డిపార్ట్‌మెంటల్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌ను సోమవారం రక్షణ శాఖ అడిషనల్ కంట్రోలర్ జనరల్ పీఎన్ సుకుల్ ప్రారంభించారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ చాంపియన్‌షిప్‌లో దేశంలోని 35 కేంద్రాల నుంచి 1200 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. కార్య నిర్వాహక కార్యదర్శి టీ.రాంబాబు, సౌత్ రిజియన్ కంట్రోలర్ డాక్టర్ ఎం.అంజనేయులు, మేజర్ జనరల్ ఎన్. శ్రీనివాస్‌రావు, కంట్రోలర్ వై.రాజరెడ్డి తో పాటు రక్షణ శాఖ ప్రముఖులు కె.వెంకటరావు, ఎం. శ్రీనివాస్, కె. బాలకృష్ణ, డాక్టర్ జే.శిరిష్ చౌదరి పాల్గొన్నారు.




Scanned by CamScanner